ప్రతి అక్షరం ప్రజాహితం

RNI TITLE CODE: 16425

www.andhrapragathi.com

నేటి

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి -01 సంచిక - 228 బుధవారం 10 ఏప్రిల్ 2024, ఎడిటర్: సీఎం. శ్రీనివాస్ , పేజీలు - 4 , వెల -03/-

## పండగ వేల వాలంటీర్లకు చంద్రబాబు తీపి కబురు...

**- టిడిపి అధికారంలోకి రాగానే నెలకు పదివేల వేతనం..!**



**ఆంధ్ర ప్రగతి/మంగళగిరి, ఏప్రిల్ 09**: తెలుగు వారు గొప్పగా నిర్వహించుకునే పండగ ఉగాది అని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... కొత్త ఏడాది మొదటి రోజు, చైత్రమాసంలో ప్రజా చైతన్యం కొత్తపుంతలు తొక్కుతూ, మన జీవితాలు ముందుకు తీసుకుని వెళ్లాలని కోరుకున్నారు. తెలుగు ప్రజలకు ఎంకో గొప్పగా నిర్వహించుకునే పండగ ఉగాది అన్నారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్ల రూ. 10 వేల గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించారు. వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవచేసే వాళ్లకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.వైసీపీ పాలనలో చెడు తప్ప మంచి లేదని చంద్రబాబు విమర్శించారు. మొత్తం చేదు, కారంగానే మార్చేశారన్నారు. ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారన్నారు. బకాసురుడి మాదిరిగా వైసీపీ ప్రభుత్వానికి కప్పం కట్టాల్సి వస్తుందన్నారు. పేదలను మరింత పేదలుగా చేసే విధానాలను వైసీపీ వివరాలు 2లో

## ఉగాది వేడుకల్లో సీఎం దంపతులు



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 09:** ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులకు ఉగాది పండుగ సందర్భంగా పండితులు వేద ఆశీర్వచనం పలికారు. అనంతరం పండితులు అందించిన ఉగాది పచ్చడిని సీఎం దంపతులు స్వీకరించారు.శావల్యాపురం మండలం గంటావారిపాలెం వద్ద క్యాంపులోనే కార్యక్రమం జరిగింది. శాలువా కప్పి, అక్షింతలు చల్లి ఆశీర్వాదం ఇచ్చారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ క్రోధి నామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు, విజయాలు సిద్ధించాలని సీఎం ఆకాంక్షించారు. ఈ ఏడాది సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని అన్నారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## అస్సాంకు రఘురామిరెడ్డి జగన్‌కు షాక్.. అందుకోసమేనా..?



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 09:** లోక్‌సభ ఎన్నికల వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. లోక్ సభతోపాటు ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో 19 ఐపీఎస్‌లు సీఈసీకి లేఖ రాయడం కలకలం రేపింది.ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్‌లో చర్చ జరుగుతుండగానే తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది.జగన్ సర్కార్‌లో కీలకంగా ఉన్న ఐపీఎస్ అధికారి కొల్లి రఘురామ్‌రెడ్డిని ఏపీ నుంచి బయటకు పంపింది. ఆయనను అస్సాంలోని ఎన్నికల పోలీసు అబ్జర్వర్‌గా నియమించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఇప్పటికే ఆరుగురు ఐపీఎస్‌లను బదిలీ చేసిన ఎన్నికల సంఘం, తాజాగా రఘురామ్‌రెడ్డిని ఏపీ నుంచి దూరంగా పెట్టింది. ఈ మేరకు సోమవారం సాయంత్ర ఉత్తర్వులు జారీ అయ్యాయి.అస్సాంలోని 10 నియోజకవర్గాలకు పోలీసు అబ్జర్వర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు ఐపీఎస్ అధికారి రఘురామిరెడ్డి. దీంతో ఏపీ నుంచి అస్సాంకు ఆయన వెళ్లనున్నారు. అక్కడే విధులు నిర్వహించ నున్నారు. జగన్ అధికారంలోకి రాగానే రఘురామ్‌రెడ్డిని ఏరికోరి తెచ్చుకుంది వైసీపీ సర్కార్. ముఖ్యంగా రాజధాని భూములపై వేసిన సిట్ కమిటీకి ఆయనే అధిపతి. అంతేకాదు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసిన అధికారి కూడా. ఆయన సిన్సియార్టీని గుర్తించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈసారి అస్సాంలో కీలక బాధ్యతలు అప్పగించింది.జగన్ సర్కార్ ఐపీఎస్ అధికారి రఘురామ్‌రెడ్డికి కీలక బాధ్యతలను అప్పగించింది. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్‌మెంట్ విభాగం, ఔషధ నియంత్రణ మండలి డీజీగా నియమించింది. ఈ క్రమంలో మాజీ మంత్రి నారాయణ కళాశాలు, నివాసంపై ఆయన సోదాలు చేశారు.గత ఎన్నికల వరకు సాధారణ పరిశీలకులు మాత్రమే ఉండేవారు. అయితే ఎన్నికలు మరింత స్వేచ్ఛగా నిర్వహించాలనే ఉద్దేశంతో కేంద్రం ఎన్నికల సంఘం ఈసారి పోలీసు అబ్జర్వర్లను నియమించింది. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల్లోని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను పరిశీలకులుగా పంపిస్తోంది.ఇదిలావుండగా సోమవారం ఉదయం తాడేపల్లి సిట్ కార్యాలయం వద్ద కొన్ని పేపర్లను దహనం చేశారు. అందులో సీఐడీ నమోదు చేసిన కేసుల్లో హెరిటేజ్‌కు చెందిన డాక్యుమెంట్లు ఉన్నాయి. వివరాలు 2లో

## భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు జెడ్ కేటగిరీ భద్రత




**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ, ఏప్రిల్ 09:** దేశంలో లోక్‌సభ ఎన్నికల వేళ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు వీఐపీ భద్రత కల్పించారు. ఈ మేరకు ఆయనకు జెడ్ కేటగిరీ కింద వీఐపీ భద్రతను కల్పించారు. ఈ మేరకు భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుఆర్ సాయుధ కమాండో దళాలు పూర్తి భద్రతను కల్పించనున్నాయి. ఎన్నికల నేపథ్యంలో రాజీవ్ కుమార్‌కు ముప్పు పొంచి ఉందని కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అధికార వర్గాలు జెడ్ కేటగిరి భద్రతను నియమిస్తున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ముప్పు పొంచి ఉందనీ.. భద్రతా ఏజెన్సీలు కేంద్రప ప్రభుత్వానికి ఇటీవల సిఫార్సు చేశాయి. వారి సిఫార్సులను పరిశీలించిన కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. రాజీవ్ కుమార్‌కు జెడ్ కేటగిరి కింద వీఐపీ భద్రతను ఏర్పాటు చేసింది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన 40 నుంచి 45 మంది సిబ్బంది సెంట్రల్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్‌కు రక్షణ విధుల్లో పాల్గొంటారని కేంద్ర హోంశాఖ వర్గాలు చెబుతున్నాయి.

## జగన్ కాన్వాయ్‌లోకి మరో యువకుడు.. భద్రతా వైఫల్యమా.? మరో కోడి కత్తి డ్రామానా..?

**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 09:** ఎన్నికల వేళ నేతల ఎత్తుగడలు వెరైటీగా ఉంటాయి. ప్రజల నుంచి సానుభూతి పొంది ఎన్నికల్లో గెలుపొందేందుకు రకరకాల వ్యూహాలను అవలంభిస్తారు.ఈ విద్యలో వైసీపీ అధినేత జగన్ ఆరితేరిన వారని నేతలే బహిరంగంగా చెబుతుంటారు. సీఎం జగన్ పర్యటనకు వెళ్తేచాలు.. రోడ్డుకు మధ్యలో అటు ఇటు చెట్లను సైతం తొలగిస్తారు. ఎక్కడ చూసినా చివరకు పరదాలే కనిపిస్తాయి.తెలుగు రాష్ట్రాల హిస్టరీలో ఈ విధంగా వ్యవహరించే ముఖ్యమంత్రులను ఎప్పుడూ చూడలేదని కాకలు తీరిన రాజకీయ యోధులు తరచు చెబుతున్నమాట. ముఖ్యంగా సీఎం జగన్ దగ్గరకు వెళ్లాలంటే నాలుగంచెల భద్రత ఉంటుంది. అలాంటిది సీఎం జగన్ కాన్వాయ్ వద్దకు ఓ యువకుడు ప్రవేశించి ఓ వాహనం అద్దాలను తల, చేతులతో గట్టిగా మోది బద్దలు కొట్టడం కలకలం రేపుతోంది. ఇది భద్రతా వైఫల్యమా? లేక కావాలనే కోడి కత్తి మాదిరి ప్లాన్ చేశారా? ఇలా రకరకాల ప్రశ్నలు పార్టీ అభిమానులను వెంటాడు తున్నాయి.అసలేం జరిగింది? ప్రకాశం జిల్లా మార్కాపురంలోని పొదిలిలో ఆదివారం జగన్ సభ సందర్భంగా ఈ ఘటన జరిగింది. సీఎం జగన్ కాన్వాయ్ శ్రేణి వాహనంపైకి కంభాలపాడుకు చెందిన విష్ణు అనే యువకుడు దూసుకొచ్చాడు. తాను వైసీపీకి, సీఎం జగన్‌కు వీరాభిమానినని చెబుతున్నాడు. ముఖ్యమంత్రి వద్దకు వెళ్లాలనే ఉద్దేశంతోనే వచ్చానని అంటున్నాడు.పటిష్టమైన భద్రతను దాటుకుని ఆ యువకుడు ఎలా వచ్చాడన్నది అసలు ప్రశ్న. ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్నారు ఉన్నతాధికారులు. జిల్లా అధికారుల నుంచి వివరణ తీసుకున్నట్లు సమాచారం. ఆ యువకుడికి మానసిక పరిస్థితి సరిగా లేదని, మద్యం మత్తులో ఉండడం వల్లే అలా చేసినట్టు తెలుస్తోంది. వెంటనే యువకుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వైద్య పరీక్షల నిమిత్తం ఒంగోలు జీజీహెచ్‌కు తరలించి పరీక్షలు చేయించారు. అలాగే యువకుడి కుటుంబసభ్యులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.హిస్టరీలోకి వెళ్తే.. ఐదేళ్ల కిందట విశాఖ ఎయిర్‌పోర్టులో జగన్‌పై వైసీపీ అభిమాని కోడికత్తితో దాడి చేశాడు. అప్పట్లో అదొక సంచలనం. అప్పటి చంద్రబాబు సర్కార్‌పై నమ్మకం లేక ఏకంగా హైదరాబాద్ వచ్చి ట్రీట్‌మెంట్ చేయించుకున్నారు జగన్. ఆ తర్వాత కోడి కత్తి వ్యవహారం గురించి చెప్పనక్కర్లేదు. ఈ కేసు వ్యవహారం ఎలా సాగిందన్నది. సరిగ్గా 2021 ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే సీన్ రిపీట్ అయ్యింది.నందిగ్రామ్ ఎన్నికల ప్రచారంలో సీఎం మమతాబెనర్జీ గాయపడ్డారు.. వీల్ ఛైర్‌పై కూర్చొని నామినేషన్ దాఖలు చేశారు. గతేడాది తెలంగాణలో జరిగిన ఎన్నికల సందర్భంగా మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి కూడా ఈ విధంగానే గాయపడ్డారు. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన గెలిచారు.. ఆ పార్టీ ఓడిపోయింది. అది తర్వాత విషయం. వరుస విషయాలను గమనించిన రాజకీయ నేతలు.. ఇవన్నీ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్‌కిషోర్ ఆలోచన లేనని చెబుతున్నారు. ఆ ప్లాన్‌ను ఇంప్లిమెంట్ చేయబోయి అడ్డంగా ఫెయిలయ్యారని అంటున్నవాళ్లూ లేకపోలేదు.ఇక వర్తమానంలోకి వచ్చేద్దాం.. సీఎం జగన్ సిద్ధం పేరిట బస్సుయాత్ర చేపడుతున్నారు. ప్రజలతో మమేకం అవుతూ వస్తున్నారు. కానీ సాయంత్రం ఏడు గంటలైతే సభలకు హాజరుకావడం లేదు. ముఖ్య మంత్రికి చీకటి అంటే భయమని, అందుకోసమే ఏడు లోపలే ముగిస్తున్నట్లు ఆ పార్టీ నేతలే బహిరంగంగా చెబుతున్నారు. ఎన్నికల పూర్తి కాకముందే వైసీపీ అధినేతకు ఓటమి భయం వెంటాడుతుందన్నది ఆ పార్టీ నేతల మాట.




## టిడిపి ఉగాది పంచాంగ శ్రవణంలో జోష్యం.!



2లో

# అంతర్జాతీయ వేదికపై మెరిసిన హాయ్ నాన్న.. ఏకంగా 11 అవార్డులు అందుకున్న సినిమా..!

**ఆంధ్ర ప్రగతి/న్యూఢిల్లీ, ఏప్రిల్ 09:** మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా ఫీల్ గుడ్ మూవీగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. నాని మరోసారి తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసాడు. తండ్రి కూతురు మధ్య ఎమోషన్ ను అద్భుతంగా తెరకెక్కించాడు దర్శకుడు శౌర్యవ్. హాయ్ నాన్న సినిమా గత ఏడాది డిసెంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే ఈ సినిమా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది.నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమా మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. శౌర్యవ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. మృణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించిన ఈ సినిమా ఫీల్ గుడ్ మూవీగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. నాని మరోసారి తన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసాడు. తండ్రి కూతురు మధ్య ఎమోషన్ ను అద్భుతంగా తెరకెక్కించాడు దర్శకుడు శౌర్యవ్. హాయ్ నాన్న సినిమా గత ఏడాది డిసెంబర్ 7న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే ఈ సినిమా సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. కలెక్షన్స్ పరంగాను నాని కెరీర్ లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలిచింది హాయ్ నాన్న. ఇదిలా ఉంటే ఇప్పుడు హాయ్ నాన్న సినిమాకు అవార్డుల పంట పండింది.తాజాగా హాయ్ నాన్న సినిమా అంతర్జాతీయ వేదికపై సందడి చేసింది. న్యూయార్క్‌లో జరిగిన ది ఒనిరోస్ ఫిల్మ్ అవార్డుల్లో హాయ్ నాన్న సత్తా చాటింది. ఈ సినిమా ఏకంగా 11 విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ నటి, ఉత్తమ జంట, ఉత్తమ బాలనటి, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ తొలి దర్శకుడు, ఉత్తమ సినిమాటోగ్రఫీ, ఉత్తమ సౌండ్ ట్రాక్, ఉత్తమ ఎడిటింగ్‌ల్లో ఇలా పదకొండు విభాగాలు హాయ్ నాన్న సినిమాకు అవార్డులు లభించాయి.హాయ్ నాన్న సినిమాకు అవార్డులు రావడంతో దర్శకుడు శౌర్యవ్ ఆనందం వ్యక్తం చేశారు. ఇక నాని ప్రస్తుతం వివేక్ ఆత్రేయతో కలిసి సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. గతంలో ఈ ఇద్దరూ కలిసి అంటే సుందరానికి అనే సినిమా చేశారు. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకో లేకపోయింది. దాంతో ఇప్పుడు ఎలాగైనా హిట్ కొట్టాలన్న కసి మీద ఉన్నారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.




# టిడిపి ఉగాది పంచాంగ శ్రవణంలో జోష్యం.!

**ఆంధ్ర ప్రగతి/మంగళగిరి, ఏప్రిల్ 09:**ఏపీలో ఉగాది సంబరాలు మిన్నంటుతున్నాయి. తెలుగు వారి కొత్త ఏడాది క్రోధ నామ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాజకీయ పార్టీల కార్యాలయాల్లోనూ వేడుకలు నిర్వహిస్తున్నారు.ఇందులో పంచాగ శ్రవణాలు కూడా ఏర్పాటు చేసి ఈ ఏడాది తమకు ఎలా ఉండబోతోందో చెప్పించుకుంటున్నారు. ఇదే క్రమంలో మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పంచాంగ శ్రవణంలో అధినేత చంద్రబాబుతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.ఉగాది వేడుకల్లో చంద్రబాబుకు వేద పండితులు ఉగాది పచ్చడి అందించారు. పంచాగకర్త మాచిరాజు వేణుగోపాల్ నేతృత్వంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఇందులో



ఆయన మాట్లాడుతూ..చంద్రబాబుకు ఈ ఏడాది కలిసి వస్తుంద న్నారు. చంద్రబాబుకు అధికార యోగం ఉందని తెలిపారు. త్రిమూర్తులు కలయికతో ఏపీకి మేలు జరుగుతోందని వెల్లడించారు. బ్రహ్మ – మోడీ, విష్ణువు – పవన్, ఈశ్వరుడు – చంద్రబాబుగా ఆయన అభివర్ణించారు. వచ్చే ఎన్నికల్లో ఏపీలో ఎన్డీయే కూటమికి 128 అసెంబ్లీ స్థానాలు, 24 పార్లమెంట్ స్థానాలు వస్తాయన్నారు. చంద్రబాబు అమరావతి నిర్మాణం చేపడతారన్నారు. మాట్లాడిన చంద్రబాబు.. తెలుగు ప్రజలకు క్రోధి నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే కూటమిగా కలసి వస్తున్నామన్నారు. వైసీపీ వ్యతిరేక ?టు చీలకూడదని కూటమిగా వస్తున్నామన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్నారు. సూపర్ సిక్స్ తోపాటు ఎలక్షన్ మ్యానిఫెస్టో తీసుకు వస్తామని తెలిపారు.

# పిఠాపురం రాజకీయాల్లో ట్విస్ట్.. పవన్ కళ్యాణ్‌పై పోటీకి తమన్నా సై!

**ఆంధ్ర ప్రగతి/పిఠాపురం:** పిఠాపురంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇక్కడి నుంచి పోటీ చేస్తుండటంతో ఈసారైనా ఆయన గెలుస్తారా? అని అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో బిగ్‌బాస్ ఫేమ్, ట్రాన్స్‌జెండర్ తమన్నా సింహాద్రి కూడా పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్‌పై పోటీ చేసేందుకు సిద్ధమయ్యింది.భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) తరఫున పిఠాపురం నుంచి తమన్నా సింహాద్రి పోటీ చేయనుంది. ఈ విషయాన్ని బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ప్రకటించారు. ఈ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల ప్రచార ఇన్‌ఛార్జిగా ఆకుల జయ కళ్యాణి వ్యవహరించనున్నారు. కాగా, తమన్న సింహాద్రి ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం ఇదే తొలిసారేమీ కాదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నుంచి నారా లోకేశ్‌పై పోటీ చేసింది.ఏపీలోని ఉమ్మడి కృష్ణా జిల్లా అవనిగడ్డ నినియోజకవర్గానికి చెందిన ట్రాన్స్‌జెండర్ తమన్నా సింహాద్రి సినీరంగంలో అవకాశాల కోసం హైదరాబాద్ షిఫ్ట్ అయ్యింది. తనకు ఉన్న కాంటాక్ట్స్ ద్వారా బిగ్‌బాస్ రియాల్టీ షోలోకి వైల్డ్ కార్డు ఎంట్రీ ఇచ్చింది. ఈ షోతో రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి పేరు తెచ్చుకుంది. ఈ క్రమంలోనే గత అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నుంచి పోటీ చేసింది. గతంలో జనసేనలోనూ తమన్నా సింహాద్రి పనిచేసింది. కానీ ఆ సమయంలో కనీసం పవన్ కళ్యాణ్‌ను కలిసే అవకాశం కూడా రాలేదని చాలా బాధపడింది. పైగా గత ఎన్నికల్లో జనసేన నుంచి టికెట్ ఆశించినప్పటికీ పార్టీ పట్టించుకోలేదు. దీంతో జనసేను వీడింది తమన్నా సింహాద్రి. ఇప్పుడు ఏకంగా పవన్ కళ్యాణ్‌పైనే పోటీకి దిగింది.



## ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై కేంద్ర మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు



**ఆంధ్ర ప్రగతి/అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి జవహర్‌రెడ్డిపై టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కేంద్ర మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేశారు. సీఎస్ ఎన్నికల సంఘం ఆదేశాలను పక్కదారి పట్టించారని , పింఛన్ల వ్యవహారంలో సీఎస్‌పై ఉన్నతస్థాయి విచారణ జరపాలని కోరారు. వాలంటీర్లను పక్కనపెట్టి ప్రత్యామ్నాయ మార్గాల్లో పింఛన్ల పంపిణీకి ఈసీ ఆదేశాలు జారీ చేయగా సీఎస్ దానిని పట్టించుకోలేదని ఆరోపించారు.సీఎస్ వైఖరితో 33 మంది మరణించారని వెల్లడించారు. కదల్లేని వారినీ సచివాలయాలకు రావాలని అధికార వైసీపీ ప్రచారం చేసిందని విమర్శించారు. ఇంటి వద్దే పింఛన్లు అందించేలా ఆదేశించాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు అందేలా చూడాలని విన్నవించారు. వైసీపీ అనుకూల నిర్ణయాలు తీసుకుంటున్న సీఎస్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. పింఛన్ల నిధులు సమకూర్చడంలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## రైలు కింద పడి ప్రేమజంట ఆత్మహత్య

**ఆంధ్ర ప్రగతి/కర్నూల్ :** వారిద్దరూ చిన్నపట్నుంచి కలిసి చదువుకున్నారు. ప్రేమలో పడ్డారు. ఏమైందో తెలియదు కానీ.. ఇద్దరూ కలిసే చనిపోయారు. ఈ విషాద ఘటన కర్నూల్ జిల్లాలోని మంత్రాలయంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. మంత్రాలయానికి చెందిన టీస్టాల్ నిర్వాహకుడు ఆంజనేయులు, జయమ్మ దంపతుల పెద్ద కుమార్తె మేకల నందిని (20) కర్నూల్‌లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఉగాది ఉండటంతో రెండు రోజుల క్రితం స్వగ్రామానికి వచ్చింది. కాగా.. మంత్రాలయం మండలం రచ్చుమర్రికి చెందిన చిన్నగోవిందు కుమారుడు చిన్నవెంకటేశులు(22) ఇంటర్మీడియట్ వరకు చదువుకుని పొలం పనులు చేసుకుంటున్నాడు. చిన్నవెంకటేశు, నందినిలు ఒకే పాఠశాలలో చదువుకున్నారు. ఈ క్రమంలోనే ఒకరినొకరు ప్రేమించుకున్నారు. నందిని ఆదివారం అర్ధరాత్రి తర్వాత ఇంట్లో కనిపించకపోవడంతో ఎంత వెతికినా ఫలితం లేకపోయింది. చివరకు మంత్రాలయం– మటుమర్రి రైల్వేస్టేషన్‌ల మధ్య ఉన్న టీబీ వంతెన వద్ద రైలు కిందపడి ప్రేమికులిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. అయితే ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారనే వివరాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## పండగ వేల వాలంటీర్లకు చంద్రబాబు తీపి కబురు...

(మొదటి పేజీ తరువాయి)

అమలు చేస్తుందని మండిపడ్డారు. సంక్షేమం ముసుగులో రూ.10 ఇచ్చి రూ.100 లాగేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో సంపద సృష్టించాలని, ఆ సంపద మంచికి ఉపయోగించాలని చంద్రబాబు అన్నారు. ఉగాది నాడు మళ్లీ మంచి రోజులు రావాలనే సంకల్పం తీసుకున్నామన్నారు. రాష్ట్ర ప్రజలకు అండగా ఉండేందుకు కూటమిగా వస్తున్నామని చంద్రబాబు చెప్పారు.ఉగాది పండుగ సందర్భంగా కొత్త లక్ష్యాలు నిర్దేశించుకోవాలని చంద్రబాబుఅన్నారు. కొత్త ఏడాదిలో సాధికారత రావాలని, ధరలు తగ్గాలి, శాంతి భద్రతలు ఉండాలని కోరుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలన బకాసురుడిని మించిపోయిందన్నారు. రాష్ట్రంలో అశాంతి, అభద్రతాభావమే కనిపిస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేసిన పార్టీ టీడీపీ అన్నారు. నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీళ్లు అందించామన్నారు. అయితే వైసీపీ సహజ వనరులన్నీ దోచుకుంటుందన్నారు. తెలుగు జాతికి మళ్లీ పూర్వవైభవం రావాలంటే... ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి.. ఇదే మన సంకల్పమని అని చంద్రబాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పంచాంగ శ్రవణం వినిపించారు. పంచాంగకర్త మాచిరాజు వేణుగోపాల్ నేతృత్వంలో పంచాంగ శ్రవణం చెప్పారు. త్రిమూర్తుల కలయికతో రాష్ట్రానికి మేలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని 128 అసెంబ్లీ, 24 లోక్‌సభ స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని వేణుగోపాల్ చెప్పారు. ఈ ఏడాది చంద్రబాబుకు అధికార యోగం ఉందన్నారు. చంద్రబాబే ఆధునిక రాజధాని అమరావతిని నిర్మిస్తారన్నారు.

## అస్సాంకు రఘురామిరెడ్డి జగన్‌కు షాక్.. అందుకోసమేనా..?

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్న పరిణామాలను గమనించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు.. ఎన్నికల సంఘానికి నివేదికలు పంపినట్టు సమాచారం. ఆయన్ని అస్సాంకు పంపించారని అంటున్నారు. ప్రస్తుత పరిణామాన్ని గమనించిన కొందరు నేతలు.. ఎన్నికల ముందు సీఎం జగన్‌కు ఊహించని షాక్‌గా చెబుతున్నాయి అంతేకాదు సిన్సియర్‌గా పనిచేసిన ఐఏఎస్‌లకు మరో దగ్గర పోస్టింగ్ ఇచ్చే అవకాశ ముందని అంటున్నారు. ఇటీవల పలువురు ఐపీఎస్‌లు సీఈసీకి లేఖ రాయడమే దీనికి కారణంగా చెబుతున్నారు. అందుకోసమే తెలివిగా విధులకు దూరం పెట్టకుండా ఎన్నికల అధికారులుగా మరో రాష్ట్రానికి పంపిస్తోందని అంటున్నారు. ఏదేమైనా ఫ్యాన్ పార్టీకి ఇది ఊహించని ఝలక్.

## శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాల ముగింపు.. స్వయంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరించిన జిల్లా ఎస్పీ



**ఆంధ్ర ప్రగతి/శ్రీశైలం:** శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాల సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఉగాది బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి రథ మహోత్సవ కార్యక్రమం ముగిసిన అనంతరం ఒక్కసారిగా భక్తులు తిరుగు ప్రయాణం కావడంతో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉండేందుకు కర్ణాటక బస్టాండ్ ఏరియా, నంది సర్కిల్, ఔటర్ రింగ్ రోడ్డు, మరి ముఖ్యంగా రోడ్డు ఎగ్జిట్ పాయింట్ వద్ద గల ట్రాఫిక్ పాయింట్ల ఉన్న అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం అయ్యారు.నంది సర్కిల్ ఎగ్జిట్ పాయింట్ వద్ద నుంచి రామయ్య టర్నింగ్, సాక్షి గణపతి, అటకేశ్వరం, ముఖ ద్వారం, శిఖరం వరకు ట్రాఫిక్ పాయింట్లలోని అధికారులతో ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వాహనాలకు ఎక్కడ అంతరాయం కలగకుండా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే నంది సర్కిల్ టోల్‌గేట్ వద్ద గల బయటకు వెళ్లే మార్గం వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణను స్వయంగా పర్యవేక్షించారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నంద్యాల ఇంచార్జీ డిఈఓ సుధాకర్ రెడ్డి పై చర్యలు తీసుకొని ఇతర జిల్లాకు బదిలీ చేయాలని డిమాండ్

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల ఏప్రిల్ 09:** 2014లో ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడిన అప్పటి కర్నూలు డిఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ ప్రస్తుత నంద్యాల ఇంచార్జి డిఈఓ కె.సుధాకర్ రెడ్డి మరల కూడా ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడి ఓటర్లను ప్రభావితం చేస్తారని ఎలక్షన్ కమిషన్ అధికారులకు మరియు నంద్యాల కలెక్టర్ లకు పిర్యాదు చేయగా, నేడు నంద్యాల కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారని ఎస్.సి ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు తేనె సాయిబాబా తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ...నంద్యాల ఇంచార్జీ జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేయుచున్న కె. సుధాకర్ రెడ్డి 2014 సాధారణ ఎన్నికల సమయంలో కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేయుచున్నప్పుడు మరియు అతనితో పాటు సీనియర్ అసిస్టెంట్ బలరామిరెడ్డి గారితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని కార్యాలయ సిబ్బందితో తనకు అనుకూలమైన అభ్యర్థికి ఓట్లు వేయాలని ప్రచారం చేస్తూ ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడడం జరిగింది. ఈ విషయంలో 23.04.2014న ఆధారాలతో భాషోపాధ్యాయ సంఘం తరుపున కె. సతీష్ కుమార్ మరియు షేక్ శ్యావలి చేసిన పిర్యాదు మేరకు తీవ్ర మందలింపు (సెన్సూర్) పనిష్మెంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎస్.సి ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు తేనె సాయిబాబా మాట్లాడుతూ...నంద్యాల ఇంచార్జి డిఈఓ ఉన్న సుధాకర్ రెడ్డి పై అనేక క్రిమినల్ కేసులున్నాయని,అనేక అక్రమ ఆస్తులు సంపాదించారనిమరియు ప్రస్తుత సాధారణ ఎన్నికలలో కూడా ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడి ఓటర్లను ప్రభావితం చేస్తారని తక్షణమే ఇతనిపై చర్యలు తీసుకొని ఇతర జిల్లా కు పంపాలని డిమాండ్ చేశారు.అంతేకాకుండా నంద్యాల ఇంచార్జీ జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేయుచున్న శ్రీ కె. సుధాకర్ రెడ్డి 01.03.2024న ఆదివారం స్కూల్స్ నడపాలని సోమవారం స్కూల్స్ సెలవు ఇవ్వాలని, స్కూల్ బస్సులు రవాణాశాఖకు అప్పగించాలని వాట్సాప్ మెసేజ్ లు పెట్టి ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు పాల్పడం జరిగింది. సదరు అంశాలు వార్తాపత్రికలలో పరచురితమయ్యాయి. కావున ఇతడు ఓటర్లను ప్రభావితం చేస్తారని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎస్.సి ఎస్టీ సంఘం డిమాండ్ చేసింది.కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ తప్పుడు విద్యార్హత సర్టిఫికేట్ తో గ్రంథాలయ సంస్థలో ఉద్యోగం చేయుచున్న బాలాస్వామి పై విచారణ నివేదిక ను కె. సుధాకర్ రెడ్డి నంద్యాల కలెక్టర్ కు సమర్పించకుండా గత ఆరు నెలలుగా దోషులను కాపాడుచున్నారనీ, అంతేకాకుండా తనకు ఎలాంటి అర్హత లేకున్నా ఎస్పీజీ ఎయిడెడ్ మోడల్ ప్రైమరీ స్కూల్




నంద్యాలలో అక్రమంగా టీచర్ దివాకర్ కు పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చి విద్యాశాఖ నిబంధనలు తుంగలో తొక్కారనీ బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ ఆరోపించారు. ఇంచార్జీ జిల్లా విద్యాశాఖాధికారి హెూదాలో అనేక అక్రమాలకు పాల్పడుచున్నార నీ, నంద్యాల జిల్లా స్థానిక నివాసి అయిన నంద్యాల ఇంచార్జీ డిఈఓ గా పనిచేయుచున్న కె. సుధాకర్ రెడ్డిపై క్రమశిక్షణా చర్యలకు సిఫారసు చేయాలని, నంద్యాల జిల్లా నుండి ఇతర జిల్లాకు బదిలీ చేయుటకై సిఫారసు చేయాలని విచారణా ధికారికి తేనె సాయిబాబా కె. సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# తాడిపత్రి ప్రాంతంలోని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో తిరిగిన జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

**ఆంధ్ర ప్రగతి/తాడిపత్రి, ఏప్రిల్ 09:** తాడిపత్రి ప్రాంతంలోని ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఈరోజు కలియ తిరిగారు. ఆ ప్రాంతంలో పరిస్థితులను తెలుసుకుని ఎన్నికల వేళ ఎలాంటి చర్యలు తీసుకుంటే ప్రశాంతంగా నిర్వహించవచ్చో తెలుసుకునేందుకు ఆయన క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారు. ముందుగా... నేరుగా తాడిపత్రి ఎస్డీపీఓ కార్యాలయానికి వెళ్లి ఆ సబ్ డివిజన్ పరిధిలోని ఫ్యాక్షన్ ప్రభావిత/ఫ్యాక్షన్ గ్రామాల్లో ఉంటున్న తాజా పరిస్థితులను సమీక్ష చేశారు. అనంతరం... నేరుగా ఆయా ఫ్యాక్షన్ గ్రామాల్లోనీ క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారు. వీరాపురం పోలీసు పికెట్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో కలియ తిరిగారు. పికెట్ సిబ్బంది, విలేజ్ పోలీసు ఆఫీసర్ లతో ముఖాముఖిగా మాట్లాడారు. ఎన్నికల వేళ... గ్రామంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గ్రామంలోని తాజా పరిస్థితుల



సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఆతర్వాత కడప రోడ్డులోని శివాలయం చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో నేరుగా పాల్గొని క్షుణ్ణంగా వాహనాలను చెకింగ్ చేయించారు. వాహనాల తనిఖీ చేపట్టి నగదు, లిక్కర్, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా చూడాలన్నారు. అనంతరం తాడిపత్రి రూరల్ పోలీసు స్టేషన్ తనిఖీ చేసి ఎన్నికల వేళ పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధులపై దిశానిర్దేశం చేశారు. అక్కడి నుండీ నేరుగా గంగాదేవి పల్లికి వెళ్లి ప్రజలతో ముఖాముఖి అయ్యారు. అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. కేసుల్లో ఇరుక్కుపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని హితువు పలికారు. ఒక్కసారి కేసుల్లో ఇరుక్కుపోవడం వల్ల మీ జీవితాలే కాకుండా మీ పిల్లలపై ప్రభావం చూపుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు. జిల్లా ఎస్పీతో పాటు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, తాడిపత్రి డీఎస్పీ సీఎం గంగయ్య, సి.ఐ లు మురళీకృష్ణ, లక్ష్మికాంతరెడ్డి, తదితరులు వెళ్లారు.

# కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు గారి 30 వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 09:**పేద ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసి తన జీవితాన్ని త్యాగం చేసిన కమ్యూనిస్టు పార్టీ ముద్దు బిడ్డ-సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి -భూ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు 30వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సాయిబాబా నగర్ లో ఉన్న సిపిఐ కార్యాలయం నందు చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శికే ప్రసాద్.ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి. శ్రీనివాసులు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించిడము జరిగింది. ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ.. జాతీయస్థాయిలో కమ్యూనిస్టు పార్టీ



నిర్మాణానికి.బలోపేతం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ మరోపక్క పేదలకు సాగు భూములు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాల ద్వారా వేలాది ఎకరాలు భూములను పేదలకు పంచిన భూపోరాట యోధులు సుదీర్ఘ కాలం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రజా ఉద్యమాల్ని నడిపించి తన ఆస్తుల్ని పేదలకు పంచి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన మహెూన్నతులు-"ఆర్డర్ లెనిన్ అవార్డు . కామ్రేడ్. చంద్ర రాజేశ్వరరావు కి ఇవ్వడం జరిగిందని తెలిపారు. దేశంలో నేడు జరుగుతున్న రాజకీయ పరిణామాలు 10 సంవత్సరాల అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికార దాహంతో దేశ ప్రజలకు ఏమాత్రం న్యాయం చేయకపోగా కులాలు మతాలు అంటూ అన్యోన్యంగా జీవిస్తున్న ప్రజల మధ్య చిచ్చుపెట్టి తిరిగి అధికారంలో వచ్చేందుకు కుట్రలు చేస్తుందని ప్రజలు మేధావులు ఆలోచించి రాబోయే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే విధంగా ప్రయత్నించాలని పై నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దప్పు ఖలీల్ మా భాష హుసేని రాంబాబు పన్నీర్ బాబు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కౌతాళంలో విచ్చులు విడిగా కల్తీకల్లు

## - ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కల్లు దుకాణదారులు - ఈత చెట్ల నుండి10 శాతం కల్లు వస్తే 90 శాతం నీళ్లు వివిధ రకాల కెమికల్స్ వాడి కల్లు తయారీ

**ఆంధ్ర ప్రగతి/కౌతాళం, ఏప్రిల్ 09:** కౌతాళం మండల కేంద్రంలో మంగళవారం రోజున బోయ లింగన్న ఒక పత్రిక ప్రకటన ఇచ్చారు అపత్రిక ప్రకటనలో భాగంగా బోయ లింగన్న మాట్లాడుతూ కౌతాళంలో విచ్చలవిడిగా కల్తీ కల్లు తయారుచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శివ గౌడ్ మరియు నాగగౌడ్ వీరు కల్తీ కల్లును కృత్రిమంగా తయారు చేస్తూ ఉన్నారు.కౌతాళం లో ఎక్కడ కూడా ఈత చెట్లే లేవు ఈత తోటలన్నీ కూడా గత మూడు సంవత్సరాల నుండి కాలిపోవడం జరిగింది ఈత తోటలను కూడా తొలగించడం జరిగింది.ఈ కల్లును శివ గౌడ్ మరియు నాగ గౌడ్ వీరి కుటుంబ సభ్యులు సొంతంగా కుత్రిమంగా కల్లుని వివిధ రకాల కెమికల్స్ వాడి తయారుచేస్తూ కౌతాళం మరియు మండలంలోని వివిధ గ్రామాలకు సప్లై చేస్తున్నారు వీరికి సొంతంగా దుకాణాలు ఉన్నాయి.ఈత చెట్ల నుండి 10 శాతం కల్లు వస్తే 90 శాతం నీళ్లు మరియు వివిధ రకాల కెమికల్స్ వాడి కల్లును తయారు చేస్తూ ఉన్నారు. అదేవిధంగా కౌతాళం లో ఎంతోమంది ఈ కల్లుకు బానిసలై ప్రాణాలు కోల్పోతూ ఉన్నారు.మరియు ముఖ్యంగా యువకులు ఎక్కువగా ఈ కల్లుకి బానిసలగా మరి అనారోగ్యం పాలవుతున్నారు. అందువలన ఈ కల్లు దుకాణాలను అధికారులు మూసివేయాలని వీరికి సంబంధించిన లైసెన్స్ లను కూడా రద్దు చేయాలని వీరిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బోయ లింగన్న తెలిపారు.



# ఎన్ఎండి ఫారుక్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూమా



**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 09:** నంద్యాల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్.ఎండి.ఫరూక్ మంగళవారం నంద్యాల నుండి కర్నూలుకు వెళ్తున్న సమయంలో నంద్యాల జిల్లా పాణ్యం మండలం తమ్మరాజు పల్లె గ్రామం వద్ద రోడ్డు కు అడ్డం వచ్చిన బర్రెను ఢీకొని వారి వాహనం యాక్సిడెంట్ కు గురి కావడం జరిగింది. కారులోని ఎయిర్ బ్యాగ్ తెరుచుకోవడంతో ఆయన స్వల్ప గాయాలతో బయటపడడం జరిగింది. మెరుగైన చికిత్సా నిమిత్తం ఫరూక్ ను నంద్యాల లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. సమాచారం తెలుసుకున్న నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనంద రెడ్డి దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు అలాగే హుటా హుటిన నంద్యాలలోని ఇంటెన్సీ రామాకేర్ ఆసుపత్రి దెగ్గరకు చెరుకుని ఫరూక్‌ని పరామర్శించడం జరిగింది.భూమా మాట్లాడుతూ దేవునిదయవల్ల ఫరూక్ చిన్న గాయాలతో బయటపడ్డారని అలాగే ఆయన త్వరగా కోలుకోవాలని ఆ దేవిడిని మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. అలాగే ఆయన త్వరగా కొలుకొని త్వరలోనే దయనందక జీవితంలో మనందరితో కలిసి పాల్గొంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# టిటిడి ఈవో పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు



**ఆంధ్ర ప్రగతి/తిరుపతి, ఏప్రిల్ 09:**"తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ , వైసీపీ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి అభినయ్ గెలుపు కోసం టీటీడీ నిధులను దారి మళ్లిస్తున్న టీటీడీ ఈఓ ధర్మారెడ్డి" అంటూ...నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నియోజకవర్గ ఇంఛార్జులకు కూడా ప్రతిరోజూ కోటాలో బ్రేక్ దర్శన్, సుపథం టిక్కెట్ల జారీ. ఎన్నికల ముఖ్య అధికారి ముకేశ్ కుమార్ మీనాని కలిసి ధర్మారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి , బీజేపి అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ , మీడియా ప్యానలిస్ట్ పాటిబండ్ల రామకృష్ణ మరియు టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి

# ఎన్ఎండి ఫారుక్ ను పరామర్శించిన నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి

**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 09:** పాణ్యం మండలం తమ్మరాజుపల్లె సమీపంలో మంగళవారం మధ్యాహ్నాం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మాజీ మంత్రి, నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ ను నంద్యాలలోని ఓ ప్రవేటు ఆసుపత్రిలో నంద్యాల పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిడా. బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి లు పరమార్శించారు. ఫరూక్ ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలని, ఎన్నికల ప్రచారంకు అంతరాయం కలుగకుండా ఆ బాధ్యత తాము తీకుకుంటామని నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డా. బైరెడ్డి శబరి, బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి లు తెలిపారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మహాత్మ జ్యోతిరావు పూలే సేవా రత్న అవార్డు-2024కు సేవా భారతి అధ్యక్షుడు ఎస్.షర్ఫద్దీన్ అలి ఎంపిక




**ఆంధ్ర ప్రగతి/పాములపాడు, ఏప్రిల్ 09:** ఈ నెల 11వ తేదీ పాములపాడులో జరిగే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమానికి, మరియు ఈనెల 14వ తేదీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.దేశ పోరాటం ప్రతినిధి పాములపాడు:- ప్రతిష్టాత్మకమైన మహాత్మా జ్యోతిరావు పూలే సేవారత్న అవార్డును-2024 సంవత్సరానికి పాములపాడు కు చెందిన సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు ఎస్.షర్ఫద్దీన్ అలి ఎంపికయ్యారని పి.ఎస్.ఎస్. ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.షర్ఫద్దీన్ అలి గత 20 సంవత్సరముల నుండి అంకితభావంతో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ముస్లిం మైనార్టీల కోసం, ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమం కొరకు కృషి చేస్తున్నారని, మతసామరస్యం కొరకు విశేషంగా కృషి చేస్తున్నారని, ఆయన సేవలను గుర్తించి మా కమిటీ ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈనెల 11వ తేదీన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పూలే సేవారత్న అవార్డును సత్యశోధక్ సమాజ్ అధ్యక్షులు డాక్టర్ డి.నాగన్న , కస్టమ్స్ ఆఫీసర్ వేల్పుల.ఆనంద్ కుమార్, బీసీ ఐక్య సంఘం అధ్యక్షులు గట్టు.శంకర్ గౌడ్ , మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు ఎన్.అబ్రహం, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కలబండి.అంకన్న, ఆ వాచ్ కమిటీ మండల కార్యదర్శి సోడా బాషా, మరియు పాల్గొన్న ముఖ్య అతిథులు కలిసి అవార్డును ప్రధానం చేయడం జరుగుతుందని జాతీయ బీసీల ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు తెలిపారు.

# త్వరలో కాంగ్రెస్‌లోకి వెళుతున్నా..!

**- వైసిపి ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్**



**ఆంధ్ర ప్రగతి/అమరావతి, ఏప్రిల్ 09**: ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నానని చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు అంటే గౌరవం ఉంది.. నా భావ జాలానికి టీడీపీతో కలిసి ప్రయాణించలేకపోయానని పేర్కొన్నారు.2019 ఎన్నికల ముందు టీడీపీ నుంచి బయటికి వచ్చాను.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ కావటంతో నా భావజాలానికి సరిపోతుందని వైసీపీలోకి వెళ్ళా.. నాకు సీఎం జగన్ కి ఎటువంటి గ్యాప్ లేదు.. వైసీపీలో నాకు సముచిత స్థానం కల్పించారని ఆయన ప్రకటించారు. అయితే, వైసీపీ అధిష్టానం నన్ను పర్చూరు నియోజకవర్గం నుంచి పోటీ చేయమన్నారని ఆమంచి కృష్ణమోహన్ చెప్పారు.నాకు చీరాల అయితేనే కరెక్ట్ అనుకుని వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చానని మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు.కొద్ది రోజులుగా చీరాల ప్రజలతో మమేకమైన సందర్భంలో కాంగ్రెస్ పార్టీకి వెళ్ళమని సూచించారు. క్లిష్ట పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలోకి వెళు_న్నాను.. ఆటో గుర్తుతో మరో సారి పోటీ చేయాలనుకున్నా.. కానీ, కేంద్ర ఎన్నికల సంఘం ఆటో గుర్తును రద్దు చేసింది.అందు వల్ల చీరాల ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో ఘన విజయం సాదిస్తానని ఆమంచి కృష్ణమోహన్ వెల్లడించారు.

# నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.ఎండి ఫరూక్‌కు తృటిలో తప్పిన పెను ప్రమాదం

**- కర్నూలుకు వెళుతుండగా బర్రెలను ఢీకొన్న కారు బెలూన్ ఓపెన్ కావడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డ ఫారుక్. -జాతీయ రహదారిపై తరచు రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణంపై స్థానికులు మండి పడుతున్నారు - రహదారుల అధికారులకు టోల్ వసూళ్లు చేసే శ్రద్ధ రహదారుల పర్యవేక్షణపై లేదంటూ స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు**













**ఆంధ్ర ప్రగతి/నంద్యాల, ఏప్రిల్ 09:** మాజీ మంత్రి టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ ఎండి ఫారుక్ మంగళవారం సాయంత్రం నంద్యాల నుంచి కర్నూలుకు తన కారులో వెళుతుండగా పాణ్యం మండలం తమ్మరాజు పల్లె దగ్గర ఆయన వాహనము రోడ్డుపై దాటుతున్న బర్రెలను ఢీ కొట్టింది. అయితే కారులో ఎయిర్ బెలూన్స్ వెంటనే తెరుచుకోవడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎన్.ఎమ్ డి ఫరూక్ స్వల్ప గాయాలతో పెను ప్రమాదం నుంచి ఎలాంటి ప్రాణహాని హానికరమైన గాయాలు లేకుండా బయటపడ్డారు. ఈ ప్రమాదంలో ఆయన ప్రయాణిస్తున్న కారు ముందు భాగము నుజ్జునుజ్జు అయింది. యాక్సిడెంట్ అనంతరము తక్షణమే మరో కారులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఫరూక్ ని హుటాహుటిన నంద్యాలలో ఉన్న నంద్యాల ఇన్సెంటివ్ ట్రామాకేర్ హాస్పిటల్ కు తరలించారు. సకాలంలో మెరుగైన వైద్యం అందడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు డాక్టర్లు వెల్లడించారు. జరిగిన సంఘటనను తెలుసుకొని పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆత్మీయులు, అభిమానులు బంధుమిత్రులు స్నేహితులు తండోపతండాలుగా తరలివచ్చి ఎన్ ఎండి ఫరూక్ ని రాజకీయాలకు అతీతంగా అందరు కూడా పరామర్శించడం జరిగినది. అందులో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, వైసిపి ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, వైసిపి కేంద్ర కార్యనిర్వాహక సభ్యులు మలికిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ అధ్యక్షులు పిపి నాగిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి, టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి వహీద్ అహ్మద్, నంద్యాల పార్లమెంటు బిజెపి కన్వీనర్ అభిరుచి మధు, ఎస్ డి పై ఎస్ డి పి ఐ పార్టీ అధ్యక్షులు హతబుల్లాఖాన్, పలువురు టిడిపి మరియు వైసిపి కి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరుతున్నారు.

## పందెంలో గెలపొందిన వృషభరాజములకు బహుమతులు ప్రధానం చేసిన చంద్రశేఖర్ రెడ్డి



**ఆంధ్ర ప్రగతి/పాణ్యం, ఏప్రిల్ 09:** పాణ్యం మండలం గగ్గటూరు గ్రామం నందు ఊరి లో ఉన్న రైతుల ఎద్దుల బల ప్రదర్శన జరిగింది ఇందులో మొదటి బహుమతి రెండో బహుమతి మూడవ బహుమతి అందజేయడం జరిగింది. వైయస్సార్సీపి నాయకుడు సద్దల చంద్రశేఖర్ రెడ్డి మరియు సద్దల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వీళ్లకు ప్రైజ్లు అందజేయడం జరిగింది. ఈరోజు ఉగాది సందర్భంగా ఎద్దుల పందాలు పెట్టడం జరిగింది ఇందులో పాల్గొన్న ఎద్దులు కూడా గగ్గటూరు గ్రామ ప్రజలవే మరియు గగ్గాటూరు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## తితిదే ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



**ఆంధ్ర ప్రగతి/కర్నూలు, ఏప్రిల్ 09**: శ్రీ క్రోధినామ సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో కర్నూలు నగరం, కుమ్మరి వీధిలోని శ్రీరాంబోట్ల దేవస్థానం నందు శ్రీపాద నరేశ్ కుమార్ శర్మచే పంచాంగ పఠనం చేయించారు. ఈ సందర్భంగా వారు రాజాది నవనాయకుల ఫలితాలు, ద్వాదశ రాశుల ఫలితాలు వినిపించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ నగరూరు దీప్తి, కార్పోరేటర్ శ్రీనివాసరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి పి.దినేశ్, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు పసుపులేటి నీలిమ, ముద్రికా కళాశ్రవంతి అధ్యక్షులు పి.వి.భాస్కర్, అర్చకులు కె.గిరీశ్వర శర్మ, ఆలయ కమిటీ సిబ్బంది పెద్ది శ్రీనివాసులు, కృష్ణ కాంత్ శర్మ, జె.విజయ్ కుమార్ , సంపతి రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో ఘనంగా క్రోధినామ సంవత్సర ఉగాది ఆస్థానం



**ఆంధ్ర ప్రగతి/తిరుమల :** తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం క్రోధినామ సంవత్సర ఉగాది ఆస్థానాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేతమలయప్ప స్వామివారికి, విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేశారు. విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశించారు. శ్రీవారి ఉత్సవర్ల పక్కనే మరో పీఠంపై స్వామివారి సర్వసైన్యాధ్యక్షులు విశ్వక్సేనుల వారిని ఉంచి ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపచేశారు.అనంతరం పంచాంగ శ్రవణం జరిగింది. బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా ఉగాది ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఏవి.ధర్మారెడ్డి పాల్గొన్నారు.

